# హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండానే..



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

2లో

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 23 | ఫిబ్రవరి | 2025
పేజీలు 8

-వట్టిపోయిన రాపల్లి మేజర్
-పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్న రైతులు

# సాగర్ ఆయకట్టులో.. ఎండుతున్న పంటలు..!





వర్షాకాలంలో అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. అతివృష్టి కారణంగా వర్షాకాలంలో సాగు చేసిన మొక్కజొన్నతో పాటు పత్తి దెబ్బతిన్నది. యాసంగిలోనైనా కలిసి రాకపోతుందా అని మొక్కజొన్న సాగు చేసిన రైతులకు సాగు నీరు అందక కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. సాగర్ ఆయకట్టుకు సంబంధించి వారబంధి విధించడంతో చివరి భూములకు నీరందక మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. పంటలను రక్షించుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికైనా సాగర్ ఆయకట్టు చివరి భూములకు నీటిని అందించాలని వారబంధిని తక్షణం ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో

# చివరి వరకు పోరాడితేనే విజయం




-టెన్నిస్ క్రీడ నైపుణ్యతను చాటుతుంది
-జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరకు విజయం సాధించవచ్చనే స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడ ఇస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఖమ్మం సర్దార్ పటేల్ మైదానంలో ఖమ్మంజిల్లా టెన్నిస్ అసోసియేషన్ (కెడిటిఏ) ఆధ్వర్యంలో చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ జాతీయ స్థాయి టెన్నిస్ (మెన్స్) క్రీడా పోటీలను శనివారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్ వేసి ప్రారంభించారు. మైదానం చుట్టు తిరిగి కలెక్టర్ సౌకర్యాలను, టెన్నిస్ కోర్టులను పరిశీలించారు. టోర్నమెంట్ నిర్వహకులతో

మిగతా 2లో..

# పాలనకు మతం రంగు పూస్తున్న బిజెపి




-లౌకికవాద భవితవ్యం ప్రశ్నార్థకం
-సాగర్ జలాల్లో తెలంగాణ వాటా దక్కాల్సిందే
-సిపిఐ సమావేశంలో బాగం

ప్రజాపక్షం/ఖమ్మం : బిజెపి పాలనకు మతం రంగు పూస్తుందని ప్రతి దానిని మతం కోణంలోనే చూస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మతాన్ని బూసిగా చూపి రాజకీయ ఎజెండాగా మార్చుకుని బిజెపి లబ్ది పొందాలని చూస్తుందని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం, వైరా, పాలేరు, మధిర నియోజక వర్గాల సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. మిడికంటి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో

మిగతా 2లో..

# సాగర్ ఆయకట్టులో ఎండుతున్న పంటలు..!

**ప్రజాపక్షం/ఖమ్మం :** సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదు. సాగర్ జలాలకు సంబంధించి సాగునీటి విషయంలో వారబంధి విధించడంతో నీరు కేవలం ఆయకట్టు పై భూములకు తప్ప చివరి భూములకు నీరు అందడం లేదు. బోనకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని చింతకాని, బోనకల్, మధిర మండలాల పరిధిలోని భూములకు నీరు అందడం లేదు. కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల్లోని ఆయకట్టు చివరి భూముల పరిస్థితి దయనీయంగా ఉంది. బిబిసి పరిధిలోని రాపల్లి మేజర్ వట్టిపోయింది. ఈ కాలువ క్రింద సాగు చేసిన మొక్కజొన్న పంట ఎండిపోతుంది. పంటను కాపాడుకునేందుకు



ప్రత్యామ్నాయ మార్గాలు లేక రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందన్న దశలో సాగునీటి కొరత ఏర్పడడంతో పంటలు ఎండిపోతున్నాయని ప్రత్యామ్నాయ అవకాశాలు కూడా లేవని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి, మొక్కజొన్న తోటలను కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయం లేక ఎండిపోతున్న భూములను చూసి తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. కల్లూరు, తల్లాడ మండలాల్లో సాగర్ ఆయకట్టు పరిధిలో పొట్ట దశలో ఉన్న వరి పొలాలు సాగునీరు లేక ఎండిపోతున్నాయి. రైతులు సుదూర ప్రాంతాల నుంచి ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తరలించి పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అనేక వ్యయ ప్రయసాలకోర్చి పంటలను కాపాడుకుంటున్నామని అధికార యంత్రాంగం సాగర్ ఆయకట్టు చివరి భూములకు నీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని పంటలను కాపాడుకునే క్రమంలో వారబంధిని ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి ఉన్నామని ఇప్పుడు పంటలు ఎండిపోతే మరో రెండేళ్ల వరకు కోలుకునే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పంటలను కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పాలనకు మతం రంగు పూస్తున్న బిజెపి

**(మొదటిపేజీ తరువాయి)**
హేమంతరావు మాట్లాడుతూ మోడీ పదేళ్ల పాలనలో ప్రజల మధ్య మత పరమైన విభజన తీసుకు రావడంలో బిజెపి దాని అనుబంధ సంస్థలు సఫలీకృతమయ్యాయని ఆయన తెలిపారు. మెజార్టీ, మైనార్టీ పద్ధతిలో బిజెపి వ్యవహరిస్తుందని ఇదే పద్ధతి కొనసాగితే భవిష్యత్తులో దేశంలో శాంతి కొరవడుతుందని ఆయన అన్నారు. పాలనకు మతం రంగు పూయడం వల్ల లౌకికవాద భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందన్నారు. కార్పొరేట్లు సంపన్న వర్గాలు మినహాయించి మరో వైపు చూసే ఆలోచనలో బిజెపి లేదన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మత భావన దేశ ఐక్యతను ప్రశ్నార్థకం చేసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఆర్థికంగా భారత్ వెలుగుతుందని చెబుతున్న బిజెపి పాలనలో ఉపాధి కల్పన రంగాలు వట్టిపోయాయని వ్యవసాయ రంగం కూనరిల్లుతుందని చిన్నతరహా పరిశ్రమలు మూతపడ్డాయని కేవలం కార్పొరేట్ సంస్థలు మాత్రమే పురోగతిలో ఉన్నాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ వాటాకు ఇబ్బంది జరిగితే భారత కమ్యూనిస్టు పార్టీ సహించదన్నారు. కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించాలని చారిత్రక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతు భరోసా విషయంలో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని అనుమానాలకు తావివ్వకుండా ప్రతి రైతుకు రైతు భరోసా అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని హేమంతరావు కోరారు. ఆయకట్టు చివరి భూములకు సాగర్ జలాలను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి పాల్గొన్నారు.

# చివరి వరకు పోరాడితేనే విజయం






**(మొదటిపేజీ తరువాయి)**
మాట్లాడి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి కలెక్టర్ ట్రయల్ మ్యాచ్ ఆడి తనకు క్రీడల పట్ల ఉన్న మక్కువను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడా పోటీలకు ఖమ్మం వేదికైందన్నారు. మంచి కోర్టు, ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేసుకోవడం మన జిల్లాలో ఉన్న టెన్నిస్ అసోసియేషన్ చిత్తశుద్ధికి నిదర్శనమని కలెక్టర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మరింతగా క్రీడా స్ఫూర్తిని చాటుకునేలా టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేసుకుందామన్నారు. టెన్నిస్ తనకు చాలా ఇష్టమైన క్రీడ అన్నారు. ఖమ్మంలో టెన్నిస్ కోర్టు నిర్వహణ చాలా బాగుందని ఇక్కడ పిల్లలకు టెన్నిస్‌లో మంచి శిక్షణ అందించే కోచ్‌లు ఉండడం అదృష్టమన్నారు. టెన్నిస్ క్రీడ ద్వారా మంచి ఫిజికల్ ఫిట్‌నెస్, మెంటల్ స్టేబిలిటి లభిస్తాయన్నారు. టెన్నిస్ క్రీడలో ఎటువంటి పరిస్థితుల నుంచైనా విజయం సాధించవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఐదు సెట్లలో రెండు సెట్లు కోల్పోయి మూడో సెట్‌లో చివరి పాయింట్ దగ్గర నుంచి పోరాడి విజయం సాధించిన మ్యాచ్‌లు అనేక ం ఉన్నాయన్నారు. ఫెదరర్, నాథల్, జకోవిచ్ లాంటి క్రీడాకారులు అనేక సార్లు ఓడిపోయే పరిస్థితుల నుంచి విజయం సాధించారని కలెక్టర్ తెలిపారు. మన జీవితంలో కూడా ఎటువంటి పరిస్థితులు వచ్చినా నిబద్ధతతో నిజాయితీగా ఉంటూ ఓటమి ఒప్పుకోకుండా చివరి వరకు పట్టువదలకుండా పని చేస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తామన్నారు. ఆ స్ఫూర్తిని మనకు టెన్నిస్ క్రీడ అందిస్తుందన్నారు. ఆటలు ఆడుతున్నప్పుడు పోటీ ఉంటుందని గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. మన దేశం నుంచి లియాండర్ పెస్, సానియామిర్జా లాంటి టెన్నిస్ క్రీడాకారులు రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మొదటి జాతీయ మ్యాచ్‌ను కర్ణాటకకు చెందిన ఆర్యాన్ మెహతా, మహారాష్ట్రకు చెందిన ఆదిత్య రానావడే ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌ను కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, ఏసిపి కుమార స్వామి, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మంజిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, కాళ్ల పాపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండానే..

**ప్రజాపక్షం/మణుగూరు :** పేదల ప్రజల హక్కులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం నిరంతరం పోరాటాలు చేసేది ఎర్రజెండానే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని చుక్కుడుగుంట గ్రామంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మైసా కొండయ్య భవనంలో అమరవీరుల స్మారక సంస్మరణ పైలాన్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేదల కోసం, వారి హక్కుల కోసం నిత్యపోరాటాలు చేసేది ఎర్రజెండా పార్టీలే అన్నారు. స్వతంత్రానికంటే ముందే కమ్యూనిస్టు పార్టీ అంటరానితనం నిర్మూలించాలని, సమానత్వం రావాలని, భూ సంస్కరణలు కొనసాగించాలని, దున్నేవానికే భూమి కావాలనే నినాదంతో అనేక పోరాటాలు కొనసాగించినట్లు చెప్పారు. సిపిఐ ఆధ్వర్యంలో వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఉందని చెప్పారు. పేదల హక్కులు, కార్మిక సంక్షేమం, రైతు సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేసి ప్రభుత్వాలను నిలదేసే పార్టీ మనదని, ఆ దమ్ము, సత్తా మరే ఇతర జెండాలకు లేదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిలబడే ఎర్రజెండాను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేదప్రజలపై భూస్వాముల పెత్తనం ఉండేదని, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వారిని ఎదురించి అనేక పోరాటాలు కొనసాగించినట్లు చెప్పారు. మైసా కొండయ్యలాంటి వారి ఈ ప్రాంతంలో ప్రజల కోసం జీవితాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ దేశంలో నూరేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళల మేలు కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఎందరో త్యాగమూర్తులు పార్టీలో అమరులయ్యారని, వారికి గుర్తుగా ఏర్పాటు చేసిన స్మారకస్తూపం చిరస్థాయిగా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని చెప్పారు. ఇదే స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈ సమావేశంలో బిటిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రావుల మురళీ, రాష్ట్ర కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి, సాయిబాబా, దుర్గ్యాల సుధాకర్, ముక్కు నర్సారెడ్డి, పత్తిపాటి నాగేశ్వరరావు, ఎస్‌కే సర్వర్, సోందె కుటుంబరావు, గడ్డం మనోహరచారి, పద్మనాభ రాజు, మేడ సత్యం, రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, ఎడారి రమేష్, లక్ష్మ య్య, బాడిస సతీష్, సమ్మక్క, నిర్మల, సుజాత, రమేష్, రామారావు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలోఇబ్బదులు తలెత్తకుండా చూడాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం ఐడిఓసిలో వివిధ శాఖల అధికారులు, ముస్లీం మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, మంచినీటి సరఫరాలో భాగంగా బావులు,ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించాలన్నారు. రంజాన్ ప్రార్థనా సమయానికి అనుగుణంగా రెండు పూటాల మంచినీరు అందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రార్ధనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, రంజాన్ పర్వదినం రోజున సరిపడా పాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ నాగలక్ష్మి , భద్రాచలం ఆర్‌డిఓ దామోదర్ రావు, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, వైద్యాశాఖాధికారి భాస్కర్ నాయక్, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ సుజాత, పోలీస్‌శాఖ అధికారులు, కార్మికశాఖ అధికారి, ఆర్‌అండ్‌బి, విద్యుత్ అధికారులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా బ్రిడ్జిలు

## -మరమ్మతులు చేయాలని మండల ప్రజల విజ్ఞప్తి





**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలో ఉన్న ఆర్‌అండ్‌బి, ఎన్‌ఎస్‌పి కాల్వలపై బ్రిడ్జిలు ప్రమాదకరంగా మారాయి. ప్రాణ నష్టం జరగకముందే అధికారులు బ్రిడ్జిలకు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధితశాఖ అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలో దశాబ్దాల క్రితం నిర్మించిన శిథిలావస్థకు చేరిన ఆర్‌అండ్‌బి ఎన్‌ఎస్‌పి బ్రిడ్జిలపై అధికారులు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కొన్ని బ్రిడ్జిలపై గుంతుల ఏర్పడగా మరికొన్ని బ్రిడ్జిల రక్షణ గోడలు విరిగిపోయి ఎప్పుడు ఏ ప్రమాదం జరగుతుందోనని భయంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మధిర ఎర్రుపాలెం ప్రధాన రహదారిలో మీనవోలు కట్టలేరుపై నిర్మించిన బ్రిడ్జి సైడ్ వాల్స్ విరిగిపోయి ప్రయాణాలు ప్రమాదభరితంగా మారాయి. రాజుపాలెం బనిగండ్లపాడు గ్రామాల మధ్యన నరసింహాపురం గ్రామం శివారులో శతాబ్దాల క్రితం ఎన్‌ఎస్‌పి కాలువపై నిర్మించిన బ్రిడ్జి వెడల్పు తక్కువగా ఉండి రెండు వైపులా సైడ్ వాల్స్ విరిగిపోయి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణీకులు భయపడుతున్నారు. అదేవిధంగా వెంకటాపురం జమలాపురం గ్రామాల మధ్యన ఎన్‌ఎస్‌పి కాల్వపై నిర్మించిన బ్రిడ్జి రెండు వైపులా సైడ్ వాల్స్ విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే కొత్తపాలెం గ్రామం వద్ద బ్రిడ్జి కూలి వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. అలాగే నర్సింహాపురం వెంకటాపురం ఎన్‌ఎస్‌పి కాల్వ బ్రిడ్జిపై గతంలో ఇరుపక్కల ఏర్పాటు చేసిన రక్షణ గోడలు విరిగిపోయాయి. ఈ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. ఈ బ్రిడ్జిలపై మరమ్మత్తులు చేపట్టాలని అనేకసార్లు ఆర్‌అండ్‌బి, ఎన్‌ఎస్‌పి అధికారుల దృష్టికి, వివిధ రాజకీయ పార్టీనేతలు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే బ్రిడ్జిలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎర్రుపాలెం మండల ప్రజలు కోరుతున్నారు.

# రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి



**-గ్రంథాలయ సంస్థ కార్యకలాపాలపై అదనపు కలెక్టర్ సమీక్ష**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్‌లు ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ తన చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలను ఎంపిక చేసి రీడింగ్ రూముల ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ వసూళ్లపై దృష్టిసారించాలన్నారు. గ్రంథాలయ మరమ్మతులు, అభివృద్ధి చేయాలన్నారు. నిధుల లేమి కారణంగా నిలిచిన పనులను అందుబాటులో ఉన్న నిధులతో పూర్తి చేయలని ఆమె తెలిపారు. గ్రంథాలయం ద్వారా గతేడాది నిధుల కేటాయింపు , ఖర్చు రాబోయే సంవత్సరం నిధుల ప్రతిపాదనలు సమగ్రంగా అన్ని వివరాలతో రూపొందించి సంస్థ సభ్యుల సమావేశం వచ్చే వారంలో ఏర్పాటు చేసి సభ్యుల తీర్మానం పిదప ఆమోదానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, జిల్లాపంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జి కార్యదర్శి అర్జున్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** యాసంగి పంటలకు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో శనివారం పర్యటించారు. తొలుత సాగర్ కెనాల్ వాటర్ సరఫరా ను పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడారు. నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్యూల్ ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో స్టాక్ ను పరిశీలించారు. రికార్డులను తనీఖీ చేశారు. అనంతరం నేలకొండపల్లి పెరిలైజర్స్ అండ్ పెసిస్టైడ్ దుకాణం ను తనీఖీ చేశారు. ఎరువులు విక్రయాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎరువుల విక్రయాల లెక్కలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, రాజేశ్వరపురం సోసైటీ సీఈవో వీరబాబు, ఫర్టిలైజర్స్ అండ్ ఫస్టిసైడ్స్ అసోసియేషన్ నాయకులు గెల్లా వెంకటేశ్వరరావు, రైతులు నవీన్ యాదవ్, బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వృథా ఆగేది ఎన్నడో..?

**మండలంలో గాడి తప్పిన వీధిలైట్ల నిర్వహణ**



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధిలైట్లు వెలుగుతున్న పట్టించుకునేవారు కరువయ్యారు. పంచాయతీ కార్యదర్శి మరియు ప్రత్యేక అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యుత్ వృధా కావడంతో పాటు గ్రామ పంచాయతీలకు కరెంట్ బిల్లులు తడిసి మోపెడు అవుతున్న ప్రభుత్వం 24 గంటల పాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తుంది. కానీ విద్యుత్ వృధా నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో 31 గ్రామపంచాయతీలలో పలు గ్రామాలలో వీధిలైట్ల కోసం ప్రత్యేకంగా మూడో తీగ, ఆన్ ఆఫ్ స్విచ్లు లేకపోవడంతో నిరంతరం వెలుగుతున్నాయి. ఆటోమేటిక్ ఆన్ ఆఫ్ స్విచ్లు, ఏర్పాటు చేయాలని స్థానికులు ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాత సేవా సమితి ఆధ్వర్యంలో రేమిడిచర్ల గ్రామానికి చెందిన కొండెపాటి వెంకటేశ్వరరావు రమణ దంపతుల వితరణతో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం దాతల సహకారంతో ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు బొబ్బా కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వర చంద్ర, విద్యాసాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మీ, సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీ ఈఓ ఎ.విష్ణుమూర్తి, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో అత్తాకోడలు మృతి





**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ నాలుగు రోజుల వ్యవధిలోనే అత్త, కోడలు మృతిచెందడంతో ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం రూరల్ మండలం పొలిశెట్టిగూడెం గ్రామ పంచాయతీలోని మద్దివారిగూడెంలో నాలుగు రోజుల వ్యవధిలో అత్త, కోడలు మృతిచెందారు. బుధవారం అత్త చిక్కుల వెంకటమ్మ (60) క్యాన్సర్‌తో బాధపడుతూ మృతిచెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె మృతిచెందిన నాలుగు రోజులకు పెద్ద కుమారుని భార్య (కోడలు) చిక్కుళ్ల కృష్ణవేణి (40) శనివారం మృతి చెందింది. ఆమెకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరిద్దరు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ నాలుగు రోజుల వ్యవధిలోనే మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడికంటి చిన్నవెంకటరెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెంపటి రాము తదితరులు కృష్ణవేణి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఆదివారం జరగనున్న ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలు గణేశ్వరం ప్రభుత్వ పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయు రాలు విజయశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ ఆసుపత్రి మేనేజ్ మెంట్ మద్రు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థుకు పరీక్షా సామాగ్రి ప్యాడ్, పెన్ను, బాటిల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఎల్. గోపాలరావు మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటి వరకు గణేశ్వరం పాఠశాల నుంచి 82 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికై విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలలో వసతి సౌకర్యంతో పాటు ఉత్తమ బోధన అందిస్తారని తెలిపారు. ఐదవ తరగతిలో చేరితే ఇంటర్ వరకు విద్యను అభ్యసించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఫీక్ పాషా, వెంకటేశ్వరరావు, ఎ. విజయలక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ కుటుంబ సభ్యులందరూ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ ఐపిఎస్ అధికారి మధిర ఎస్‌హెచ్‌ఓ రిత్విక్‌సాయి కోరారు. శనివారం మధిర సిఐ కార్యాలయంలో ఖమ్మంకు చెందిన శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి ఉచితంగా ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐపిఎస్ మాట్లాడుతూ పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ ఆరోగ్యం విషయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మధిర సిఐ మధు మధిర సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు, బోనకల్ ఎస్సై మధుబాబు, సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెటిపిఎస్, కిన్నెరసాని ప్రాజెక్టులను సందర్శించిన విద్యార్థులు



**ప్రజాపక్షం/ మధిర :** పిఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ విజిట్లో భాగంగా మడుపల్లి హైస్కూల్ విద్యార్థులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటిపిఎస్, కిన్నెరసాని ప్రాజెక్టులను సందర్శించడం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం తోట నర్సింహారావు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనగా కేటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ మందడపు శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధతో విద్యుత్ ఉత్పాదనకు సంబంధించిన అన్ని విషయాలను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఖమ్మం డిఇఓ సోమశేఖర్‌శర్మకి, సెక్టోరల్ ఆఫీసర్ భాను ప్రకాష్‌కి, సిఎంఓ రాజశేఖర్, ఎఎంఓ రవికుమార్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణకి ఎంఇఓ వై.ప్రభాకర్ పాఠశాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సాగర్ జలాలను సక్రమంగా వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/చింతకాని :** రైతులు సమన్వయంతో సాగర్ జలాలను సక్రమంగా వినియోగించుకోవాలని మధిర ఏడిఏ ఎస్ విజయచంద్ర రైతులకు సూచించారు. శనివారం చింతకాని మండలం నాగిలిగొండ, ప్రొద్దుటూరు, నేరడ, తిమ్మినేనిపాలెం గ్రామల్లో ఏడిఏ పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన సాగర్ ఆయకట్టు రైతులతో మాట్లాడుతూ వారాబందిలో సాగర్ జలాలు ఇచ్చేషెడ్యూల్ ను రైతులకు వివరించారు. రైతులు ముందు చివరి ఆయకట్టు రైతులకు నీళ్లు వెళ్లే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌పీ ఏఈ సందీప్, ఏవో మానస, ఏఈవోలు రాము, తేజ తదితరులు పాల్గొన్నారు.

# సురేష్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఏలూరి సురేష్ ఇటీవల అనారోగ్యంతో భాధపడుతున్నారు. ఆయన ను శనివారం పలువురు పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, బెల్లం శ్రీనివాసరావు, చావా కృష్ణమూర్తి, బెల్లం కృష్ణమూర్తి, చావా కోటయ్య, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ చంటి, సాహిత్, చావా పుల్లయ్య, నంబూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు



ప్రజాపక్షం/ తల్లాడ : ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన డి.శ్రీనివాసరావును ఎన్నుకున్నట్లు టియుసిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్.లాల్మియా తెలిపారు. ఖమ్మం నగరంలో 300మంది ప్రతినిధులతో జరిగిన మహాసభలో డి.శ్రీనివాసరావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. డి.శ్రీనివాసరావు విద్యార్థి దశ నుంచే ప్రజా, కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో శ్రమజీవుల హక్కుల కోసం ఎంతగానో కృషి చేస్తున్న శ్రీనివాసరావును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవటం శుభపరిణామని తెలిపారు. ఈ మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి జరిగిందని, ఈ మహాసభల్లో తల్లాడ మండలానికి చెందిన పఠాన్ నాగుల్‌మీరా, ధరావత్ రమణను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవటం జరిగిందని వారు తెలిపారు. భవిష్యత్‌లో కార్మికుల సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం వీరిపైన ఉందని, శ్రమజీవుల పోరాటంలో వీరు ముందుండాలని సూచించారు.

## ప్రధానోపాధ్యాయునికి ఘనసన్మానం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలంలోని వివిధ పాఠశాలలో 27 ఏళ్ల గా ఉపాధ్యాయుడు గా, ప్రధానోపాధ్యాయుడు గా పని చేసి బదిలీ పై వెంకటగిరి వెళ్లిన పెద్ది జగన్నాధం ను ఘనంగా సన్మానించారు. శనివారం జరిగిన సన్మాన సభకార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. మండల విద్యాశాఖ కు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా పని చేశారని ప్రశంసించారు. క్లాంపెక్స్ అసిస్టెంట్ సెక్రటరీగా, మండల రిసోర్స్ సభ్యుడు గా, అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో టీవోటీ గా పని చేసి ప్రతిభచూపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి.గోవిందరావు, సురష్, బి.శ్రీనివాస్, కోటేశ్వరరావు, భవాని, కరుణశ్రీ పాల్గొన్నారు.

## మార్చి 10 లోపు పనులు పూర్తి చేయాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : జాతీయ గ్రామీ ణ ఉపాధి హామీ పథకం పనులు మార్చి 10 కల్లా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని కట్టుకాచారాం, అప్పలనరసింహాపురం గ్రామాలలో శనివారం పర్యటించారు. తొలుత ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం నర్సరీలను సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశువుల షెడ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలలో మొక్కలను సంరక్షించేందుకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన . వెంట ఈజీఎస్ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రముఖ వ్యాపారవేత్త చెన్న లక్ష్మీనరసింహారావు మృతి



ప్రజాపక్షం/బోనకల్‌: మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన చెన్న లక్ష్మీనరసింహారావు(78) అనారోగ్యం తో హైదరాబాద్‌లోని ఎఐజిలో చికిత్స పొందు తూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు, సంఘం నాయకులు గుర్రం పూర్ణచంద్రరావు, చెన్న కమలకుమార్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులున్నారు. అనంతరం శనివారం కీర్తిశేషులు చెన్నా నాగేశ్వరరావు సతీమణి కమలేశ్వరి(85) ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె మృతదేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరికి నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లపోతు గోపి, వెచ్చ సీతారాములు, గుర్రం పుల్లరావు, గుర్రం వెంకటేశ్వరరావు, రంగా జనార్ధన్, తెల్లాకుల శ్రీనివాస్, రంగా శ్రీకాంత్, గెల్లా ఉదయ్‌కుమార్, మోహన్‌రావు, సుగ్గల బ్రహ్మం, పబ్బతి బ్రహ్మం తదితరులున్నారు.

# నాసిరకంగా ఇండ్ల మరమ్మతులు

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సింగరేణి బాధితులు**
**-పర్యవేక్షించని సింగరేణి సివిల్ శాఖ అధికారులు**
**-ఇష్టారాజ్యంగావ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు**





ప్రజాపక్షం/సత్తుపల్లి: దేవుడు కరుణించినా, పూజారి వరమివ్వలేదు అన్నట్లు ఉంది సింగరేణి అధికారుల తీరు. సింగరేణి బాంబు బ్లాస్టింగ్‌లతో ప్రభావిత ప్రాంతాలైన ఎన్టీఆర్, వెంగళరావునగర్ కాలనీలలో దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మత్తులలోను చేతివాటం ప్రదర్శిస్తూ, నాసిరకంగా పనులు చేపిస్తున్నారని పలు గృహాల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో జరుగుతున్న ఇండ్ల మరమ్మత్తులలో నాసిరకం సిమెంటు, ఇసుక వాడుతున్నారని కాలనీవాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మరమ్మత్తులు చేసిన ముడ్నాళ్ళ ముచ్చటగానే మిగులుతున్నాయని ఆయా గృహాల యజమానులు ఆవేదన చెందుతున్నారు. సింగరేణిలో జరుగుతున్న బాంబ్ బ్లాస్టింగ్ లతో తమ ఇండ్లు పూర్తిగా ధ్వంసమై, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని దిన, దిన గండం నూరేళ్ల ఆయుష్షుగా జీవించామని, ఎంత జాగ్రత్తగా ఉన్న దెబ్బతిన్న గృహాలపై నుండి స్లాబులు ఊడి మీద పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదని ఇక చేసేది లేక పోరాటమే శరణ్యం అంటూ ఏండ్లుగా పోరాటం ఫలితంగా సింగరేణి అధికారులలో కదలిక వచ్చి ఇండ్ల మరమ్మత్తులకు అంగీకరించిందన్నారు. అంతా సవ్యంగా జరుగుతుంది కదా అనుకున్న సమయంలో ఇండ్ల మరమ్మత్తులలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో గడ్డలు కట్టిన సిమెంటు, పనికిరాని ఇసుకను ఉపయోగించి తూతూ మంత్రంగా పనులు చేస్తున్నారని, తద్వారా తమ గృహాలు ముందు పుట్టి కంటే మరింత అద్వానంగా మారుతున్నాయని, రానున్న వర్షాకాలంలో తమ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చేలా ఉందని, తాము పోరాడి గెలిచినా, అధికారుల తీరుతో ఓడిపోతున్నామని గృహాల యజమానులు కన్నీరు పెట్టుకుంటున్నారు. సుమారు 150 ఇండ్లకు మరమ్మత్తుల నిమిత్తం, ఒక్కో ఇంటికి రూ. 2 నుండి రూ.3 లక్షల కేటాయించినా మరమ్మత్తుల విషయంలో మాత్రం అంత ఖర్చు చేయకుండా, అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై వెనకేసుకుంటున్నారని గృహాల యజమానులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై కాంట్రాక్టర్లు వివరణ కోరగా అధికారులు ఇచ్చిన సిమెంటు, ఇసుకతోనే తాము పని చేస్తున్నామని, తమకేమీ తెలియదని అంతా సింగరేణి సివిల్ అధికారులే చూసుకుంటారన్నారు. విషయంపై సింగరేణి సివిల్ శాఖ ఎస్.ఈ రవిని వివరణ కోరెందుకు చరవాణిలో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

**సెక్యూరిటీ జీఎం చందా లక్ష్మీనారాయణ**



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : రెండు వారా ల పాటు జరిగిన యస్ పిసి డ్రిల్ పి.టి. ఇన్ స్ట్రక్టర్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందా లక్ష్మి నారాయణ, జనరల్ మేనేజర్ సెక్యూరిటీ హాజరై సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని చెప్పారు. డ్రిల్ పి.టి. ఇన్ స్పెక్టర్ శిక్షణ భవిష్యత్తులో చాలా ఉపయోగకరమైనదని అన్నారు. ఈ శిక్షణ వలన సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణతో డ్రిల్ ఫిజికల్ ట్రైనింగ్ చేస్తూ, తమ శారీరక, మానసిక ధారుడ్యం పెంపొందించుకొలని చెప్పారు. అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుందని, యస్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, సెక్యూరిటీ సిబ్బందికి అన్ని రకాల వాతావరణం నుండి రక్షణ కోసం ప్యాబ్రికేటెడ్ చెక్ పోస్టుల కోసం కృషి చేయడం జరుగుతుంది హామీ ఇచ్చారు. యస్‌పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ఉత్తమ ట్రైనీ లుగా ఎంపిక కాబడిన యన్. మల్లికార్జున్ రావు, ఆర్.అనిల్ కుమార్ లకు బహుమతి ప్రదానం చేశారు. శిక్షణా సిబ్బంది అందరూ జనరల్ మేనేజర్ సెక్యూరిటీ చేతుల మీదుగా జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డి.నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, జి.భాస్కర్ రెడ్డి, జమేదార్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకే మళ్లీ పట్టం

**-మరోసారి నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలుగా బర్ల నాగమణి నియామకం**



ప్రజాపక్షం/బూర్గంపాడు: కాంగ్రెస్ అధిష్టానం మరోసారి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పలక లంబ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు ప్రకటించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా అందుకున్నారు. కష్టానికి తగిన ఫలితం పొందడం పట్ల ఆమె అభిమానులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల విధేయతగా పని చేశానని అధికారంలోకి వచ్చినప్పుడు అదే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తన కష్టానికి ప్రతిఫలంగా మరోసారి నాకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పలక లంబ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పట్ల ఎప్పుడు విధేయతగా ఉంటానని అన్నారు. తన వెన్నంటే ఉంటూ నియోజకవర్గంలో మహిళా సభ్యత్వాలు అధికంగా చేసేందుకు తోడ్పాటు అందించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాల లబ్దిదారులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## నేడు వైరాలో తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష

ప్రజాపక్షం/వైరా: వైరాలోని మధిర రోడ్డులో బస్టాండ్ నుంచి వెళుతుండగా మొదట ఉన్న తెలంగాణ గురుకుల బాలికల విద్యాలయంలో నేడు జరిగే 5వ తరగతి కామన్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని సూపర్‌డెంట్ రామాఓ ప్రకటనలో తెలిపారు. సెంటర్ కోడ్ 251601 అని తెలంగాణ బాలికల గురుకుల విశ్వవిద్యాలయంలో 192 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని, ఉదయం 11గంటలకు ప్రవేశ పరీక్ష ప్రారంభమవుతుంది. ప్రవేశ పరీక్ష వ్రాసి విద్యార్థులను వారి తల్లిదండ్రులు గంట ముందుగా పాఠశాల వద్దకు తీసుకొని రావాలని సూచించారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు బ్లాక్ బాల్ పెన్, హాల్‌టికెట్, పరీక్ష ఫ్యాడ్ తీసుకొని రావాలని సూచించారు.

# పొరుగు దేశాలకు పిండివంటలు





ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో ముగ్గురు స్వయం సహాయక సంఘాల మహిళలు బృందంగా ఏర్పడి పల్లె పట్టణ ప్రజలకు అవసరమగు పలు రకాల రుచికర పిండి వంటకాలను తయారుచేసి అనుమతులపై ఆర్డర్లపై తయారుచేసి అందిస్తున్నారు. గ్రామంలోని శ్రీ సాయిరాం స్వయం సహాయక సంఘాల సభ్యులు దేవరపల్లి కృష్ణకుమారి, హనుమంతు సుభద్ర, మద్దినేని అరుణ ముగ్గురు స్వయం సహాయక సభ్యులు ఉమ్మడిగా అన్ని రకాల పిండి వంటలు అయినా అరిసె , మిఠాయి, లడ్డు బూంది, చక్రాలు, కజ్జికాయలు, గవ్వలు, కాజాలు, పనస తొనలు, పప్పు చెక్క, పల్లి ఉండ, పల్లి పట్టి,కొబ్బరి బూరెలు, కొబ్బరి లడ్డూలు, సున్ని ఉండలు, సన్నకారపు పూస, చక్రాలు, పల్లీ పకోడీ, రిబ్బన్ పకోడీ,వెన్న మురుకులు, సకినాలు, తో పాటు చట్నీలు అయినా మటన్, చికెన్, ఫిష్, టమాట, మామిడి, గోంగూర, కొరివి పచ్చడి, నిమ్మకాయ, చింతకాయ, అల్లం పచ్చడి తదితర పిండి వంటలతో పాటు పచ్చళ్ళు తయారు చేసే ఆర్డర్లపై కల్లూరు మండలం లింగాల గ్రామంలో గత కొన్ని రోజులుగా తయారుచేసి హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం, కొత్తగూడెం, కల్లూరు, వైరాలతోపాటు అమెరికా ఇతర పరుగు దేశాలు రాష్ట్రాలకు రెండు రోజుల్లో తయారుచేసి ఆర్డర్లపై వారికి పార్సిల్ చేసి పంపిస్తున్నారు. కేజీల ప్రకారం ధర నిర్ణయించి రుచికరమైన వంటలను అందిస్తున్నారు. వారి సెల్ నెంబరు గ్రామాల్లో పట్టణాలలో ఇతర దేశాలలో ఆ సెల్ నెంబర్లను తీసుకొని తయారు చేసి కార్గో మరియు కొరియర్ సర్వీసులలో పంపిస్తున్నారు. మరియు ఒక్కరోజులో బస్సులలో అడ్రస్సులతో పార్సిల్ చేసి పంపిస్తున్నారు. ఎవరికి కావాలంటే వారికి ఆర్డర్లపై పంపిస్తున్నారు. దీని వలన ఆరు నెలల్లో మూడు లక్షల పైగా వ్యాపారం చేసి లబ్ధి పొందినట్లు మహిళలు తెలుపుతున్నారు.ఈ విషయమై వారిని వివరణ కోరగా స్త్రీ శక్తి, ఉషోదయ మండల సమైక్య కల్లూరు మరియు స్త్రీ నిధి బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తే ఇంకను వారికి ప్రజలందరికీ అవసరమైన వంటకాలను అందిస్తామని వారు తెలుపుతున్నారు.

# చిట్టి బుర్రలు.. పెద్ద ఆలోచనలు...



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డి పల్లి మండలంలో ఎర్రగుంట కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ స్థాయి బాలమేళ కార్యక్రమం రాజాపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని రిటైర్డ్ ఆర్జెడి సరోజినీ దేవి, మండల విద్యాధికారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ మేళాలో 13 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల బోధనోపకరణాలను బాలమేళాలో ప్రదర్శించారు. ప్రాథమిక స్థాయి పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు వారి చిట్టి బుర్రలతో ఉన్నటువంటి ఎన్నో అద్భుతమైన విషయాలను..బోధనోపకరణాల రూపంలో తయారు చేసుకొని ఈ బాలమేళా కార్యక్రమములో విజయవంతంగా ప్రదర్శించారు. వీటిని సందర్శించిన పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల వారి యొక్క మేధస్సును వారి ఆలోచనలను ప్రశంసించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా భాస్కర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ రమేష్, ఉపాధ్యాయులు వసుంధర, భూక్య శ్రీను, తేజవతి కృష్ణ, అగ్గి రవి, బానోతు నాగేశ్వరరావు, ధరావత్ పుల్లయ్య, ఆంబోతి సీతారాం, అనిత, వెంకట నిర్మల, పద్మ, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభ్యర్ధులంటే ఇంత చిన్న చూపా..?




ప్రజాపక్షం/బూర్గంపాడు:ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యా శాఖ అధికారులకు గిరిజన అభ్యర్థులంటే ఇంత చిన్న చూపా గ్వార్ బాయ్ ట్రైబల్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రింట్ మీడి యా ప్రెస్ క్లబ్ నందు ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి విద్యా శాఖ అధికారులు తప్పుల తడకతో ఏజెన్సీ 2008 డిఎస్సీ అభ్యర్థుల జాబితాను ప్రకటించడం వల్ల సుమారు 200 మంది గిరిజన అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని వాపోయారు. తప్పును సవరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కళ్లకు కట్టినట్లు తప్పులను ఎత్తి చూపిన తప్పు జరగలేదంటూ మోసం చేసే పరిస్థితిలో ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ఉన్నారని ఆరోపించారు. 30 శాతం డిఈడీ అభ్యర్థుల వలన నష్టపోయిన బిఎడ్ అభ్యర్థులంటే ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టిలో ఉద్యోగం చేస్తున్న వారని అర్థం నిజం చేస్తూ ప్రకటించిన ఎఫెక్టెడ్ 30శాతం 215 లిస్టులో 182 మంది నష్టపోనీ ఉద్యోగం చేస్తున్న వారి పేర్లు ప్రకటించారని, 215 లిస్టులో కేవలం 33 మంది మాత్రమే ఎఫెక్ట్ అయిన అభ్యర్థుల పేర్లు ఉంచడానికి చూస్తే గిరిజనుల పట్ల విద్యాశాఖ అధికారులకు ఎంత చిన్న చూపో అర్థం చూసుకోవచ్చని మండిపడ్డారు. ప్రకటించిన జాబితాలో తప్పులున్నాయని ఆధారాలతో చూపించిన మంత్రులు సబ్ కమి టీ మెంబర్స్ లా డిపార్ట్మెంట్ నుండి అనుకూలంగా చేయవలసిందిగా కోరిన విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. దీని వల్లన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో 191 మంది గిరిజన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఏజెన్సీ గిరిజన డిఎస్సీ 2008 అభ్యర్థులకు న్యాయం చేయాలని గ్వార్ బాయ్ ట్రైబల్ సేవ సంఘం తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూక్యా చిరంజీవి, భూక్యా ఏసు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల, నవోదయ సీట్లు అత్యధికంగా సాధిస్తున్న సాయి ఎక్సలెంట్



ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు మండలంలో ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన కోచింగ్ ఇస్తూ గురుకుల, నవోదయ సీట్లు అత్యధికంగా సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ సాయి ఎక్సలెంట్ స్కూల్ అని పడమటి నర్సాపురం మాజీ సర్పంచ్ కట్రా మోహన్ రావు అభినందించారు. జూలూరుపాడు మండలం, పాపుకొల్లు రోడ్డు నందు గల సాయి ఎక్సలెంట్ విద్యాలయంలో నాలుగవ తరగతి గురుకులం చదువుతున్న విద్యార్థులకు శనివారం ఆయన పరీక్షా సామాగ్రి పెన్నులు, స్కేళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారావుపేట గ్రామ పెద్దలు వెంకటనారాయణ రావు, ఉపాధ్యాయులు భద్రం, నబీనా, ప్రశాంతి, నవ్య మరియు గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎంఎల్‌ఏ పాయం



ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు గ్రామానికి చెందిన సుధనాల నాగేశ్వరరావు 24గంటల కడుపు నొప్పి రావడం వలన కొన్ని రోజుల క్రిం అప్రెంటిక్స్ ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు వారి స్వగృహానికి వెళ్లి నాగేశ్వరరావుని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన గొల్ల కోటేశ్వరరావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు వారి స్వగృహానికి వెళ్లి కోటేశ్వరరావును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో బూర్గంపాడు మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు




ప్రజాపక్షం/కామేపల్లి: ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్‌ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తి స్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన, అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

## ఎమ్మెల్యే జారే సౌజన్యంతో తీరిన కరెంటు కష్టాలు

ప్రజాపక్షం/ములకలపల్లి: మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ప్రతి వేసవి కాల సమయంలో విద్యుత్ వినియోగం పెరిగి లోవోల్టేజ్‌తో గృహ ఉపకరణాలు తరచూ పాడైపోతున్నాయని ఈవిషయాన్ని గ్రామస్తులు అధికారులకు ఎన్నో సార్లు విన్నవించినా స్పందించలేదు. ఈవిషయంపై కాంగ్రెస్ నాయకులు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే జారే సౌజన్యంతో జగన్నాధపురం టౌన్‌లో త్రీ ఫేస్ సరఫరా ఇచ్చారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ మంజూరు అయి పది సంవత్సరాల నడుస్తున్న గ్రామంలో త్రీఫేస్ కరెంట్ లేకపోవడం వల్ల అనేక సార్లు ప్రజలు ఇబ్బంది పడ్డారని లోవోల్టేజ్ కారణంతో అనేక సార్లు గృహపకరణ చెడిపోయి నష్టం జరిగిందని, జగన్నాధపురంలో త్రీఫేస్ మంజూరు చేయించి లోవోల్టేజ్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చ



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ను మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు శనివారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయ పరిస్థితిలపై చర్చించినారు.కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలపై రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కావలసిన సూచనలను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట కల్వకుంట్ల తారక రామారావు వనమాకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వనమా రాఘవేందర్, వనమా రామకృష్ణ, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల మధు చంద్, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## యువత వాకింగ్ రన్నింగ్‌కు, మెడిటేషన్ యోగాకు దగ్గరవ్వాలి

ప్రజాపక్షం/జూలూరుపాడు: యువత వాకింగ్ రన్నింగ్ కు, మెడిటేషన్ యోగాకు దగ్గరవ్వాలని ఎంఆర్‌పిఎస్ జూలూరుపాడు మండల అధ్యక్షులు దిబ్బెందుల సాయికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడ చూసినా కొంత యువత మత్తుకు బానిసై ఎప్పుడు మత్తులోన ఊగి తూలుతున్నారని, అలాంటి వారిని చూసి కొందరు ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అదే కాకుండా కొంత యువత మెరుగ్గానే ఉన్నారని, అలాంటి యువత మత్తు మార్గంలో పడకుండా నిత్యం మెడిటేషన్ యోగాలు వాకింగ్‌లు, రన్నింగ్ లు చేస్తూ మండల పరిధిలో ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అధికారులు ఆ సమస్యను పరిష్కరించేదాకా తిరిగి సమస్య పరిష్కారం వరకు కృషి చేసి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ యువత రంగంలో ఎదుగుతూ రాజకీయంలో కూడా అడుగులు పెట్టి యువత అంటే ఏమిటో ప్రజలకు సమాజానికి తెలిసేటట్లుగా చూపెట్టాలని ప్రకటనలో తెలిపారు.

# నాగమణి మృతికి మాజీ మంత్రి పువ్వాడ సంతాపం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ముదిగొండ మండల మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతిచెందింది. ఆమె మృతిపట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. సామినేని హరిప్రసాద్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. నాగమణి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. నాగమణి భౌతికాయాన్ని ఎంఎల్‌సి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, జెడ్పి మాజీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిఏ సిహెచ్ రవికిరణ్, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్, మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్, బెల్లం వేణు, లక్ష్మారెడ్డి, పెంట్యాల పుల్లయ్య, ముత్యాల వెంకటాప్పారావు, బంకా మల్లయ్య, పచ్చా సీతారామయ్య, మీగడ శంకర్, పోట్ల ప్రసాద్, బిక్షం, రాము, మంకెన రమేష్ తదితరులు నాగమణి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్**




**ప్రజాపక్షం/కొణిజర్ల :** మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అన్నారు. కొణిజర్ల గ్రామశాఖ రైతు సంఘం మహాసభ శనివారం మండల కేంద్రం కొణిజర్లలోని దొండపాటి భవన్‌లో దడిపిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు అనేక కష్టనష్టాలకోర్చి పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మిర్చిపంటకు నల్లి తెగుళ్లవలన పెట్టుబడి భారం పెరిగిందని కాని మిర్చికి గిట్టుబాటు ధరలేదని క్వింటాకు కనీసం రూ 25 వేలు ధర లభించేవిధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిర్చిరైతులు గిట్టుబాటు ధరకోసం మిర్చిబోర్డు ఏర్పాటు సాధనే లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మార్చి ఒకటోతేదీన కొణిజర్లలో నిర్వహించే రైతుసంఘం మండల మూడో మహాసభ కు పెద్ద ఎత్తున రైతులు, నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల రైతుసంఘం కార్యదర్శి తండు సోమయ్య, రైతుసంఘం నాయకులు స్వర్ణ రమేష్, తుప్పతి రామారావు, కొమ్మినేని వెంకయ్య, తోటపల్లి సీతారాములు, అడపా వెంకటేశ్వర్లు, రాయల వెంకయ్య, సూరంపల్లి రమేష్, కృష్ణయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలి

**-కోయచలకలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తెలిపారు. శనివారం రఘునాథపాలెం మండల పరిధిలోని కోయచలక గ్రామంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పర్యటించారు. గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, హెల్త్ సెంటర్‌ను, వెటర్నరీ ఆసుపత్రిని ట్రైనీ కలెక్టర్ సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాల గురించి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులతో ట్రైనీ కలెక్టర్ ముచ్చటించారు. అక్కడ ఉపాధ్యాయులతో మాట్లాడారు. హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని హెచ్‌ఎంకు సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోజు వారి ఎంత మంది వస్తున్నారు, మందులు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పశు వైద్యశాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా, ప్రభుత్వం అందించే సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూడాలని ట్రైనీ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శిరీష, రమాదేవి, మాజీ సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు రాజ్యలక్ష్మి, నరేష్, లింగరాజు, వెటర్నరీ వైద్యులు రాధాకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఏఎన్‌ఎం సోని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రాణికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె రాణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందించారు. అదే విధంగా రాణితో పాటు చదువుకున్న తన స్నేహితులు కూడా ఆర్థికంగా రాణికి అండగా నిలిచారు. వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో రాణికి కలిసి ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థికంగా చేయూతను అందించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో రాణి బాధపడుతున్న విషయాన్ని తెలిసిన వెంటనే ఎంతో బాధ అనిపించిందని ఆమెకు ఆర్థికంగా చేయూతను అందించాలని ఉద్దేశ్యంతో వారి ఇంటికి వచ్చి వైద్య ఖర్చుల కోసం ఆర్థికంగా చేయూతను అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీతారాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఏలీషా, దుగ్గిరాల జాకోబు, గుడికి వెంకన్న, కుడిసేటి వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, వినయ్, మోర్ శ్రీకాంత్, నవీన్, గాజులు మహేష్, నాగరాజు, చింతపల్లి బుజ్జి, దుగ్గిరాల మహేష్, అర్జున్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# యువకునిపై హిజ్రా దాడి



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల పెద్ద తండాలో ఓ యువకునిపై హిజ్రా కత్తితో దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం అర్థరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దతండా పరిధిలో గల క్వాలిటీ చికెన్ దుకాణంలో బాధావత్ మోహనకృష్ణ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో సోగని వీరబాబు (హిజ్రా)తో మోహనకృష్ణ సన్నిహితంగా ఉండేవాడు. గత కొద్ది రోజులుగా తనను పట్టించుకోవడం లేదని హిజ్రా వీరబాబు మోహన్ పని చేస్తున్న చికెన్ షాపు వద్దకు శుక్రవారం అర్థరాత్రి సమయంలో వచ్చి ఘర్షణ పడ్డాడు. హిజ్రా వీరబాబు ఆవేశంతో మోహనకృష్ణపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో మోహనకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి హిజ్రాను రిమాండ్‌కు తరలించారు. దాడికి సంబంధించి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ రాజు తెలిపారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ట్రైనీ ఐపిఎస్



**ప్రజాపక్షం/ మధిర :** ఈ నెల 27న జరుగనున్న వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మధిరలోని టివిఎం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని ట్రైనీ ఐపిఎస్ రుత్విక్‌సాయి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటలను జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మధిర సిఐ మధు, తహశీల్దార్ రాళ్లబండి రాంబాబు తదితరులు ఉన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టివి9 రిపోర్టర్ రాజారావు పెళ్లిరోజు వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్ సభ్యులు టివి9 రిపోర్టర్ ఏపూరి రాజారావు పెళ్లిరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లయన్స్ సభ్యులు ఏపూరి రాజారావు దంపతుకలు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికంటి రాజగోపాల్, మాదినేని సునీత, చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, పులి కృష్ణార్జున్‌రావు, ఏడునూతల బుచ్చిరామారావు, రంగా సత్యనారాయణ, పమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలు మెరుగ్గా ఉండాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన సంక్షేమ శాఖ లో చదువుతున్న విద్యార్థుల పతో తరగతి ఫలితాలు మెరుగ్గా ఉండాలని, పూర్తిగా 10/10 ఫలితాలు వచ్చేలా విద్యార్థులను సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి మణెమ్మ అన్నారు. శనివారం స్థానిక బిఇడి కళాశాల్లో పదో తరగతి విద్యార్థుల వందశాతం ఫలితాల కోసం సబ్జెక్టు టీచర్లకు నిర్వహించిన రెండో రోజు సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పదిలో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు ఆయా సబ్జెక్టు టీచర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది పదో తరగతి ఫలితాలు 91 శాతం వచ్చాయని, ఈ సారి 100 శాతం రావాలన్నారు. ఇందు కోసం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించామని, దీనిని ప్రతీ పాఠశాల్లో ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. వెనుకబడ్డ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని రాష్ట్రస్థాయిలో చక్కటి ఫలితాలు రాబట్టి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ రమణయ్య, బిఇడి కాలేజీ ప్రిన్సిపల్ డా.వీరునాయక్, ఏటిడిఓ అశోక్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు ఒక చారిత్రిక విప్లవం

## -ఐఎఎల్ శిక్షణా తరగతుల్లో వక్తలు






**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ప్రపంచంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) (ఏఐ)తో న్యాయ వ్యవస్థలో చారిత్రిక విప్లవం రానుందని హైకోర్టు న్యాయవాది బిక్కా భగత్‌సేన్, సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక డిపిఆర్‌సిలో న్యాయవాదులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె. ఉమాదేవి ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ న్యాయవాదులు నిత్యం అధ్యయనం చేస్తూ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. న్యాయవాదులు నిత్యం విద్యార్థులేనన్న వాస్తవాన్ని గుర్తెరగాలని ఆమె తెలిపారు. బిక్క భగత్‌సేన్ కృత్రిమ మేధస్సుపై మాట్లాడుతూ ప్రస్తుతమున్న సాంకేతిక పరిజ్ఞానంతో న్యాయవాదులు పోటీపడాలంటే కృత్రిమ మేధస్సు చాలా అవసరం అన్నారు. జూనియర్ న్యాయవాదులకు న్యాయ వ్యవస్థలోని ప్రాథమిక దశ నుంచి తుది దశ వరకు కృత్రిమ మేధస్సు వివిధ కేసులలో వాదనలకు ఉపయోగపడుతుందన్నారు. సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు చట్టాలలో భారతీయ సాక్ష అధినియం (బిఎస్‌ఏ) అతి ముఖ్యమైందన్నారు. కొత్తగా వచ్చిన ఇన్ఫార్మేషన్ టెక్నాలజీకి అనుగుణంగా ఈ చట్టాలలో మార్పులు చేశారని ఇప్పుడు నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం లేదన్నారు. గతంలో ఉన్న ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1972 స్థానంలో బిఎస్‌ఏను తీసుకు వచ్చారని ఇప్పుడు సమాజంలో మార్పులకు అనుగుణంగా చట్టంలో మార్పులు చేయడం జరిగిందన్నారు. పాత చట్టంలోని లోసుగులను నేరస్తులు అనుకూలంగా మార్చుకుని బయట పడేవారని ప్రస్తుత చట్టంలో అటువంటి అవకాశం లేదని విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. క్రాస్ ఎగ్జామినేషన్ అనేది ఒక రోజులో వచ్చే విద్య కాదని అనునిత్యం సాధన చేయడం వల్ల వృద్ధి చెందుతుందన్నారు. సాధన లేకుండా న్యాయవాద వృత్తిలో కొనసాగం కష్టమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంపటి అపర్ణ, ఎస్సి, ఎస్టి కోర్టు న్యాయమూర్తి దేవినేని రాంప్రసాదరావు, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి అర్చనాకుమారి, మహిళా కోర్టు న్యాయమూర్తి వాసుకుల శీనయ్య, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కల్పన, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బెక్కం రజని, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్థన్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్, ఐఏఎల్ సీనియర్ నాయకులు పోట్ల మాధవరావు, పెమ్మసాని పట్టాభి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె లతీఫ్, ఓరుగంటి శేషగిరి రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుంకర సత్యనారాయణ, బాగం మాధవరావు, ఐఏఎల్ నాయకులు నవీన్, తెల్లపోలు వెంకట్రావు, ఇమావలి, ఉమామహేశ్వరరావు, జివి లక్ష్మి నారాయణ, కె. శరత్‌బాబు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోగ్ బండారా కార్యక్రమంలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి బంజారాలు సన్మార్గంలో నడుచుకోవాలని అనేక బోధనలు చేసి వారి మనుగడ ఎలా సాగించాలో తెలియపరిచిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని సద్గురు శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి పల్లెలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి చాలా సంతోషంగా ఉండాలని, బంజారా ఐక్యలతో ఉండే సేవాలాల్‌కి మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ల రంగారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, సూతకాని జైపాల్, గుగులోతు లక్ష్మీ బాయి, సిపిఎం పార్టీ నాయకులు భూక్యా వీరభద్రం, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, బిడికె.రత్నం, ఫనితి శ్రీను, దార్న రాజశేఖర్, పల్లపు కొండలు, బత్తుల గీత, శ్రీను, ధీరావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు రాము, వాంకుడోతు బీక్యా, సక్కుబాయి, గుడిపూడి సురేష్, వీరంశెట్టి సీతారాములు, షేక్ పండు, గుగులోతు దుర్గ, తేజావత్ రవి, తేజావత్ రాము, ఆది ఆనందరావు, షేక్ అన్సర్, తేజావత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 చెల్లించాలి



**ప్రజాపక్షం/పాల్వంచ :** 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణ చంద్రరావు అన్నారు. మండల పరిధిలోని మల్లారం ఎస్‌టి గుంపు, ఉలవనూరు లక్ష్మీ దేవిపల్లి అడ్డ రోడ్డు గ్రామసభలు వజ్జా పాసు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వీసంశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం తునికాకు టెండర్లు పిలిచి అదును దాటక ముందు ప్రూనింగ్ పనులు చేపట్టాలన్నారు. రెండో పంటగా తునికాకు సేకరణాను ఈ ప్రాంత ప్రజలు భావిస్తారని, గత పెండింగ్ బోనస్ సొమ్ములు ఆకసేకరణ కంటే ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. 14 జిల్లాల్లో లక్షలాది మంది తునికాకు జీవనోపాదిని అందిస్తుందని, ఆకు సేకరణ సమయంలో ప్రమాదానికి గురైతే రూ.25 లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి శ్రీనివాస్, అమృతరావు, మహమ్మద్ పాషా, మహంకాళి తిరుపతిరావు, గుగులోత్ బద్యానాయక్, మహిళా సమాఖ్య నాయకురాలు కోరెం సర్ణలత, వాసం చుక్కమ్మ, సారమ్మా తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీ దేవిపల్లి శాఖ కార్యదర్శిగా వాసం కన్నయ్య, సహాయ కార్యదర్శిగా ఎండి పాషా, మల్లారం శాఖ కార్యదర్శిగా మాడె గణేష్, సహాయ కార్యదర్శిగా మాడే దూలయ్యతో పాటు 21 మందితో నూతన కమిటీని ఎంపిక చేశారు.

# అకాల వర్షంతో మిర్చి రైతులు ఆందోళన



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండలంలో అక్కడక్కడ చిరుజల్లులతో కూడిన అకాల వర్షం రావడంతో మిర్చి రైతులు ఆందోళన చెందారు. శనివారం సాయంత్రం ఒకసారిగా మబ్బులు కమ్ముకు వచ్చి వర్షం కురిసింది. వాతావరణం చూసి రైతులు మిర్చి కల్లాల్లో ఉన్న మిర్చిని కాపాడేందుకు ఉరుకురు పెట్టారు. రైతులు హడావుడిగా కల్లాల్లో ఉన్న మిర్చి పై పరదాలు కప్పారు. ఇప్పటికే మిర్చి రేటు రూ.12వేలకు పడిపోవడంతో రైతులు పెట్టుబడులు రాక దిగాలు చెందుతున్నారు. దీంతో పాటు తెలంగాణలో అక్కడక్కడ మూడు రోజులపాటు చిరు జల్లులు కురుస్తాయి అనడంతో మరికొంత ఆందోళన చెందుతున్నారు. రైతులు ఇప్పటికే చేతికొచ్చిన పంటకు ధరలు అయిపోవడం, మరోవైపు వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం మిర్చి రైతులకు కనీసం రూ.20వేలు మద్దతు ధర కల్పించాలని కోరుతున్నారు.

# అంగన్‌వాడీ విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్యనగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మదన్మోహన్ రేపాల నల్గొండ వారి సౌజన్యంతో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆట వస్తువులు అందించారు. ఈ సందర్భంగా లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని అన్నారు. పిల్లలకు ఈ వయసు నుండే క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకి అందిస్తున్న మెనూను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ పిల్లలకు గత 15 సంవత్సరాలుగా చిన్నారులకు, కావాల్సిన మౌళిక సదుపాయాలు జిల్లాలో అనేక కేంద్రాల్లో అందించామని వారికి కావాల్సిన డ్రస్సులు బెంచ్‌లు బీరువాలు తదితర సామాగ్రిని అందించామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, రంగా సత్యనారాయణ, వై.బుచ్చిరామారావు, అంగన్‌వాడీ టీచర్ మట్టూరి శ్రీదేవి, ఆయా రేణుక తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఖమ్మం పోలీసుల విజ్ఞప్తి



**ప్రజాపక్షం/వైరా:** ఈ నెల12న మధ్యాహ్నం 12గంటల సమయంలో వైరా పట్టణంలో ఒంటరిగా ఇంట్లో ఉన్న ఒక వృద్ధ ఆడమినిషి ఇంట్లో ఉండగా నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు, తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కారు(పెట్రోల్ వెర్షన్)లో వచ్చారు. నలుగురిలో ఒక వ్యక్తి పోలీస్ యూనిఫామ్ ధరించి సర్వే గురించి వచ్చిన వారిలో ఆమెతో మాట్లాడి ఆమెను ఇంట్లోకి నెట్టివేసి కాళ్ళు, చేతులు, నోరును ప్లాస్టర్లతో చుట్టి కట్టివేసి ఇంట్లో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణములు, నగదు దోచుకొని పారిపోయారు. అట్టి కేసు దర్యాప్తులో భాగంగా నలుగురు దుండగులు ఫోటోలు గుర్తించడం జరిగింది. అట్టి దొంగల ఫోటోలు, వాళ్ళు ఉపయోగించిన కారు ఫోటోలు చూసి ఎవరైనా గుర్తించిన వారికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన క్రింది ఫోన్ నెంబర్‌లకు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషికంగా ఇవ్వబడును. అదేవిధంగా వారి వివరాలో గోప్యంగా ఉంచబడును. వైరా ఏసిపి రెహమాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఫోన్ నెంబర్‌లు ఏసిపి వైరా 812659146, సిఐ వైరా 812659147, ఎస్‌హెచ్‌వో వైరా 812659148.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** సంత్ శ్రీసేవాలాల్ 286వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి బోగ్ బండారా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి, పాఠశాల ఉపాధ్యాయులు డిఎస్.నాగేశ్వరరావు, బి.రవి, ఎన్.శ్రీరామ్, కె.శ్యామల, ఉషశ్రీ, చంద్రరావు, నాగేశ్వరరావు, వెంకటరమణ, ఊకే రమేష్, సింగ్యా, కపూర్యా, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీల్లో అధికారులు వెల్లడించారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఓపెన్ ఫక్షరం నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుండి ఏప్రిల్ 2024 వరకు రూ.3.61కోట్లు పనులకు సంబంధించి ఆడిట్ నిర్వహించారు. ఈ పనుల్లో రికార్డులు లేకపోవడం కూలీల సంతకాలు దిద్దుళ్ళు, కొలతల్లో తేడా, నర్సరీల రికార్డులు లేకపోవడం, నేమ్ బోర్డులు పెట్టకపోవడం, ఇంకుడు గుంటల నిర్మాణ పనులు సరిగా నిర్వహించలేదని రూ.73వేల పెనాల్టీ రికవరీ విధించారు. ఈ సందర్భంగా అడిషనల్ పిడి సిహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. మరో నెల రోజుల్లో జిల్లాలో 7.25లక్షల మంది కూలీలు అవసరమని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి 1200 మంది కూలీలకు తగ్గకుండా ఉండేవిధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పనుల్లో నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న ఏపివోలకు షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి సక్రియ, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి వెంకన్న, ఏపిడి వెంకటపతిరాజు, ఎంపిడివో సకినాల రమేష్, ఏపివో సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

